# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

గురువారం । 22 । జూన్ । 2023 । పేజీలు : 9




- కెసిఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోంది
- కరీంనగర్ అభివృద్ధి చూసి ప్రతిపక్షాల గుండెలు జల్లుమంటున్నాయి
- కలలో కూడా ఊహించని విధంగా కరీంనగర్ ముందుకు సాగుతోంది
- పనిచేసే ప్రభుత్వాన్ని ప్రోత్సహించండి
- పనికిరాని నాయకులను చెత్తబుట్టలో వేయండి
- తీగల వంతెన ప్రారంభోత్సవంలో మంత్రి కెటిఆర్



# కరీంనగర్ సిగలో తీగల మణిహారం

కరీంనగర్ బ్యూరో, జూన్ 21 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతోందని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దడంతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తూ కెసిఆర్ దేశంలోనే ప్రత్యేకతను సాధించారని కొనియాడారు. కరీంనగర్‌లో నిర్మించిన తీగల వంతెనను బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్‌లో నేడు జరుగుతోన్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాల గుండెలు జల్లుమంటున్నాయని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గంగుల కమలాకర్ నేతృత్వంలో ఈ ప్రాంతం కలలో కూడా ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గత పాలకుల హయాంలో రాష్ట్రంతో పాటు కరీంనగర్‌లో ఏం అభివృద్ధి జరిగిందో, బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి కొనసాగుతోందో ప్రజలు గమనించాలన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న ప్రజాకవి దాశరథి మాటలను ప్రస్తావించిన కెటిఆర్ ఇప్పుడు నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణి వీణ అని వ్యాఖ్యానించారు. ఆ దిశగానే కాళేశ్వరం ప్రాజెక్టునుంచి సాగునీటిని తరలించి రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఎకరాలను సస్యశ్యామలం చేస్తోన్న ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు పనికిరాని ప్రతిపక్ష నాయకులను

మిగతా 2లో..

ఆధ్యాత్మిక ఆలోచనతో

## ప్రశాంత జీవనం

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



8లో

# మంత్రి గంగులవి సంస్కారం లేని మాటలు

- రాజకీయ వ్యభిచారం చేసిన చరిత్ర గంగులదే
- వ్యాపారాన్ని కాపాడుకునేందుకు నేను రాజకీయాల్లోకి రాలేదు
- బండి సంజయ్‌తో కుమ్మక్కై వినోద్‌కుమార్ ఓడించింది నిజం కాదా..?
- మహిళల విషయంలో ఆరోపణలు వచ్చింది ప్రజలు మరువలేదు
- మంత్రి గంగుల వ్యాఖ్యలపై పొన్నం ఫైర్

కరీంనగర్ బ్యూరో, జూన్ 21 (మనం న్యూస్): మంత్రి గంగుల కమలాకర్ సంస్కారం లేని వ్యాఖ్యలు చేస్తున్నారు.. పార్టీలు మార్చి రాజకీయ వ్యభిచారం చేసే చరిత నాకు లేదు.. టిడిపి నుంచి టిఆర్ఎస్‌లోకి చేరిన చరిత్ర గంగులదే.. నేనేం వ్యాపారాలను కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి రాలేదు.. గత పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్‌తో కుమ్మక్కై బిఆర్ఎస్ నేత

మిగతా 2లో..



## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల,జూన్21 (మనంన్యూస్): అంతర్జాతీయ యోగ వేడుకల ను బుధవారం సిరిసిల్ల లోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. యోగ తో సంపూర్ణ ఆరోగ్యం,మానసిక వికాసం ప్రశాంతత లభిస్తుంది అని యోగ గురువు ఎలిగేటి కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు ,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి గంగులవి సంస్కారం లేని మాటలు

మొదటి పేజీ తరువాయి..

వినోద్‌కుమార్‌ను ఓడించింది నిజం కాదా..? ఖాళీ జాగా కనబడితే కబ్జా చేస్తోన్న చరిత్ర ఎవరిదో ప్రజలకు తెలుసు..? ఉత్సవాలకు వచ్చిన మహిళలను ఎక్కడికి తీసుకెళ్లారో..? మహిళ పట్ల అనుచితంగా వ్యవహరిస్తే.. మీడియాల్లో వచ్చిన కథనాలను ఇంకా ప్రజలు మరిచిపోలేదని'' ఏఐసిసి సభ్యులు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మంత్రి గంగుల కమలాకర్ పట్ల ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగులపై నిప్పులు చెరిగారు. తనను ఔట్ డేటెడ్‌గా వ్యాఖ్యానించిన గంగుల తన రాజకీయ చరిత్ర ఏంటో ఒక్కసారి ఆలోచించాలన్నారు.

టిడిపి నుంచి టిఆర్ఎస్‌లోకి మారి రాజకీయ వ్యభిచారం చేస్తోంది నిజం కాదా..? అని ప్రశ్నించారు. తాను విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ అనుబంధ సంఘాల్లో ఉంటూ ప్రస్తుతం కూడా కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నానని, గంగుల లాగా దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం లేదన్నారు. సొంత వ్యాపారాలను కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన కమలాకర్‌కు తనను విమర్శించే కనీస నైతికత కూడా లేదని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు సాగించిన చరిత్ర కాంగ్రెస్ నాయకులుగా తమకుందని, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన మేలేమైన ఉందా..? అని గంగులను ప్రశ్నించారు. మంత్రి గంగుల కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు చివరకు హైదారాబాద్‌లోని ఖాళీ స్థలాలను కబ్జా చేసుకుంటూ కోట్ల రూపాయలు వెనుకేసుకుంటున్నారని పొన్నం ఆరోపించారు. ఉత్సవాలను వచ్చిన మహిళలను ఎక్కడికి తీసుకెళ్లారో..? మహిళ పట్ల అనుచితంగా వ్యవహరించిన గంగుల వార్తల్లోకి ఎలా వచ్చారో..? ప్రజలింకా మరిచిపోలేదని వ్యాఖ్యానించారు.

### నేడు 'దశాబ్ధి దగా' పేరిట నిరసనః

బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తోన్న మోసపూరిత విధానాలకు నిరసనగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో దశాబ్ధి దగా పేరిట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పది తలలతో కూడిన కెసిఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు.

## కెటిఆర్ పర్యటన కోసం

# పేదోడి పొట్ట కొట్టారు

### చిరువ్యాపారి దుకాణాన్ని ధ్వంసం చేసిన వైనం

### విలపిస్తోన్న నిరుపేద కుటుంబం

సిరిసిల్ల టౌన్, జూన్ 21 (మనం న్యూస్)ః మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ పర్యటన నిరుపేద వ్యాపారి జీవనాధారాన్ని నాశనం చేసింది.. మంగళవారం జరిగిన కెటిఆర్ పర్యటన సందర్భంగా స్థానిక బివై నగర్‌లోని టీస్టాల్‌ను ఎలాంటి సమాచారం లేకుండానే నేలమట్టం చేశారు. దీంతో గత కొన్నేళ్లుగా టీస్టాల్, బజ్జీల బండితో కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తోన్న వ్యాపారి పరిస్థితి దయానీయంగా మారింది. ముగ్గురు ఆడపిల్లల సంతానమున్న స్థానిక విద్యానగర్‌కు చెందిన కాముని శ్రీనివాస్ టీస్టాల్, బజ్జీల వ్యాపారం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మంగళవారం తెల్లవారే సరికి ఆయన






జీవనాధారమైన దుకాణాన్ని మున్సిపల్ అధికారులు ధ్వంసం చేయించడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే క్రమంలో ఇటీవలనే అప్పు చేసి నూతనంగా ఏర్పాటు చేసిన గ్లాస్ కౌంటర్‌ను కూడా మున్సిపల్ సిబ్బంది నాశనం చేశారని ఆయన వాపోయాడు. దాని కోసం చేసిన అప్పు కూడా తీరలేదని, తమ కుటుంబానికి జీవనాధారంగా ఉన్న దుకాణాన్ని కూడా లేకుండా చేశారని కళ్లనీళ్లపర్యంతమయ్యాడు. అసలే అరకొర జీవితాలను వెళ్లదీస్తోన్న తమకు మున్సిపల్ అధికారుల అత్యుత్సాహం వల్ల సుమారు 70 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని తామెలా ముందుకు సాగాలని ఆవేదన వ్యక్తం చేశాడు. మంత్రి పర్యటనకు వస్తే నిరుపేదల పొట్టలు కొట్టడం అధికారులకు ఎంత మేరకు సమంజసమని ప్రశ్నించారు.

## కరీంనగర్ సిగలో తీగల మణిహారం

మొదటి పేజీ తరువాయి..

చెత్తబుట్టలో వేయాల్సిన కార్యాన్ని ప్రజలే చేపట్టాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోతున్న మంత్రి కమలాకర్‌ను వెన్నుతట్టి ముందుకు తీసుకువెళ్తూ ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రజలేదన్నారు. కుల, మతాల పేరిట దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న పార్టీలను తరిమికొట్టి, సంక్షేమం, జనహితమే లక్ష్యంగా పాలన సాగిస్తోన్న కెసిఆర్‌కు మద్ధతు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీలు భానుప్రకాష్‌రావు, ఎల్.రమణ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, సతీష్ కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ హయాంలో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మికత

### బిఆర్ఎస్ పాలనలో ఆలయాల అభివృద్ధి

### జడ్పి చైర్ పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి

సిరిసిల్ల, జూన్ 21( మనం న్యూస్): దేవాలయాల అభివద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కషితో మందిరాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. గత తొమ్మిదేండ్లలో ఆలయాలు, మసీదులు, చర్చిల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా అగ్రహారం ఆంజనేయ స్వామీ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, సిరిసిల్ల నియోజక వర్గంలోని 22 మంది అర్చకులకు ధూప, దీప నైవేద్య ప్రొసీడింగ్స్ ను అందించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో పూర్తిగా నిరాదరణకు గురైన ఆలయాలకు ప్రభుత్వం పునర్వైభవం తీసుకువచ్చిందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఆదాయంలేని ఆలయాలకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నదన్నారు. స్వతహాగా ఆధ్యాత్మికపరుడైన ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర దేవాదాయ శాఖపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు.



ఆలయాల అభివృద్ధి, ధూప దీప నైవేద్యం వంటి వినూత్న పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఆలయంలో దీపం వెలగాలనే సంకల్పంతో ధూప దీప నైవేద్య పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ఆదాయం లేని ఆలయాలకు 2015 జనవరి 9 నుంచి ప్రతి నెలా రూ.6వేల చొప్పున ప్రభుత్వం అందజేస్తూ వస్తున్నన్నదన్నారు. ఇందులో రూ.2వేలను ధూప దీప నైవేద్యాలకు, మిగిలిన రూ.4వేలను అర్చకులకు అందజేస్తున్నదన్నారు. తాజాగాఈ మొత్తాన్ని రూ.10వేలకు పెంచుతూ సీఎం కేసీఆర్ ఇటీవలనే ప్రకటించారన్నారు. అర్చకుల గౌరవ వేతనంగా రూ.5వేలు, నిత్య పూజల నిమిత్తం రూ.5వేలను నిర్ణయించిందన్నారు. ఆలయాలతోపాటు మసీదులు, చర్చిల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ వస్తున్నదన్నారు. పేద ముస్లింలు, క్రైస్తవులకు రంజాన్, క్రిస్మస్ సందర్భంగా కానుకలను అందజేస్తున్నదన్నారు.అంతేకాకుండా ముస్లింలకు ఇఫ్తార్ విందును కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. క్రిస్మస్ పండుగకు క్రైస్తవ మహిళలకు గిఫ్ట్ ప్యాక్‌లను ప్రభుత్వం ప్రతి ఏటా అందజేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్, ఆలయ చైర్మన్ గౌరిశెట్టి మహేందర్, ఆలయ ఉ_మారుతి, రేనోవేషన్ కమిటి సభ్యులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# భారతీయ యోగా ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచింది

## రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్

కరీంనగర్, జూన్ 21 (మనం న్యూస్):ప్రపంచానికి భగవద్గీతను అందించిన భారతదేశం, నేడు యోగాను సైతం విశ్వవ్యాప్తం చేసి యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా యోగా సంఘం అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. బుధవారం కరీంనగర్ మంకమ్మతోట లోని సాయి మానేరు పాఠశాలలో జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జాతీయస్థాయి యోగా పోటిల్లో రాణించిన క్రీడాకారులను, వారిని తయారు చేసిన కోచ్‌లను నిర్వహించిన సన్మానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ దోహదపడుతుందని ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలన్నారు. మానసిక, శారీరక పరిరక్షణకు యోగ ఉపయోగపడుతుందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యోగా క్రీడకు విశేష ఆదరణ ఉందని, అంతర్జాతీయ, జాతీయ క్రీడాకారులను దేశానికి అందించిన జిల్లాగా కరీంనగర్ పేరు గడించిందన్నారు. భవిష్యత్ లో యోగా సంఘం ఆధ్వర్యంలో జాతీయస్థాయి యోగా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ శాంతి, సామరస్యతకు యోగాసనాలు దోహదపడుతాయన్నారు. కరోనా వైరస్ లాంటి మహమ్మారిని అరికట్టడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. యోగా సంఘం కార్యదర్శి నాగిరెడ్డి సిద్దారెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగాను కూడా భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణలోనే 15 సార్లకు పైగా చాంపియన్ షిప్ లను కైవసం చేసుకొన్న జిల్లాగా రికార్డ్ సృష్టించిందన్నారు. జాతీయస్థాయి యోగా పోటిల్లో రాణించిన క్రీడాకారులను, వారిని తయారు చేసిన కోచ్లను శాలువాలు కప్పి జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్వైకే కో- ఆర్టినేటర్ ఎం.వెంకటరాంబాబు, జిల్లా ఒలంపిక్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, మానేరు విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, యోగా కోచ్‌లు కిష్టయ్య, రామకృష్ణ, ఉదయ్ కిరణ్, ఆనంద్ కిశోర్, ప్రవీణ, గణేశ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



### అలరించిన యోగా విన్యాసాలు

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సాయిమానేరు పాఠశాలలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో మానేరు పాఠశాల విద్యార్థులు, క్రీడాపాఠశాల విద్యార్థులు, యోగా క్రీడాకారులు చేసిన యోగా విన్యాసాలు ఆహుతులను అలరించాయి. సూర్య నమస్కారాలు, ధ్యానం, ఆసనాలు, క్రియలు అబ్బుర పరిచేలా తమ శరీరారలను బొంగరాల్లాగా తిప్పుతూ చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# యోగ శిక్షణ ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం

## వైస్ ప్రిన్సిపల్ కలందర్, ఎన్ సిసి కెప్టెన్ సంజీవ్

గోదావరిఖని,జూన్ 21 (మనం న్యూస్):-యోగ శిక్షణ ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ కలంధర్ భాష ,పెద్దపల్లి ఎన్ సిసి కెప్టెన్ సంజీవ్ లు అన్నారు.బుధవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ చాప్టర్ యోగా ట్రైనర్ తగరపు వర్షిత యోగ డే సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన వందలాది మంది విద్యార్థులకు యోగలో శిక్షణ ఇచ్చారు.అలాగే యోగ విశిష్టతపై అవగాహన కల్పించారు.యోగ వేడుకల సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ కలందర్ భాష,ఎన్ సిసి కెప్టెన్ సంజీవ్ విద్యార్థులను ఉద్దేశించి మాటాడుతూ పరిపూర్ణమైన ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగాలో శిక్షణ పొందాలని పిలుపునిచ్చారు.మానసిక ప్రశాంతతకు, శరీర దృఢత్వానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అనంతరం ఇటీవల అంతర్జాతీయ స్థాయి యోగ టోర్నమెంట్లో మెడల్ సాధించిన యోగ ట్రైనర్ తగరపు వర్షితను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ఎన్ సిసి ఇన్చార్జిలు బాలాసాయి, జ్యోత్స్న, సరిత, సంజయ్ సందీప్ ఆంజనేయులు పాల్గొన్నారు.




# పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



కరీంనగర్, జూన్ 21 (మనం న్యూస్): స్థానిక పద్మనగర్, మంకమ్మతోట పారమిత పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ముఖ్య అతిథి గా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుక ల్లో భాగంగా పాఠశాల ప్రసాదరావు విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేసారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన యోగాసనాలు అందరినీ ఆశ్చర్య పరిచాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల వయసులో కూడా తను ఆరోగ్యంగా ఉండడానికి కారణం యోగా సాధననే నన్నారు. తనువును, మనసును ఏకం చేసేదే యోగా అని, ప్రతీ ఒక్కరు రోజూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనూకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం



రాజన్న సిరిసిల్ల ,జూన్21( మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల పట్టణం 17వ పోలీస్ బెటాలియన్ లో యోగా దినోత్సవ కార్యక్రమంఘనంగా నిర్వహించారు. యోగా దినోత్సవాన్నిపురస్కరించుకుని ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగ గురువు అంజి బాబు 17వ పోలీస్ బెటాలియన్ సిబ్బందితో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమాండెడ్ యమ్ జయరాజ్ మాట్లాడుతూ మనిషి మానసిక శారీరక ప్రశాంతతకు ఒత్తిడి జయించడానికి యోగ అభ్యాసం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను పాటిస్తున్నాయన్నారు. మనస్సును, శరీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మికతను అందించేదే యోగా అని , యోగాను నిత్యం అభ్యసించడం వలన ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు యమ్.పార్థసారథి రెడ్డి ఎ.జె.పి.నారాయణ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ ఆద్వర్యంలో ప్రతిభ పురస్కారాలు



కరీంనగర్ ,జూన్ 21(మనంన్యూస్)మాస్టర్ మైండ్స్ కాలేజీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని సీనియర్ ఇంటర్ (2023) పరీక్షలో 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు, మరియు సిబిఎస్ఈలో 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలతో పాటు నగదు బహుమతులు అందిస్తున్నట్లు మాస్టర్ మైండ్స్ అకౌంట్స్ ఫ్యాకల్టీ కాసు ఉపేందర్ రాజు తెలిపారు. బుధవారం కరీంనగర్ లో ని ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం రెండు తెలుగు రాష్ట్రాల మాస్టర్ మైండ్స్ డైరెక్టర్లు మట్టుపల్లి మోహన్, మట్టుపల్లి ప్రకాశ్ ల ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 23న కరీంనగర్ తీగలగుట్టపల్లి లోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాలులో ఈ పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్, సిబిఎస్ఈ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు 9100024061, 9398685752 నంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాస్టర్ మైండ్స్ అమీర్ పేట మార్కెటింగ్ ఇంచార్జి లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న ప్రత్యేక సర్వసభ్య సమావేశం

### జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్

మంచిర్యాల ,జూన్ 21 (మనం న్యూస్): ప్రభుత్వం ఈ నెల 2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉ త్సవాలలో భాగంగా ఈ నెల 22న ఉదయం 11 గంౖ లకు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్తుల యందు 11 గంలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి 2 నిమిషాలు మౌనం పాటించాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత ఫార్మాట్లో తెలంగాణ అమరుల సంస్మరణ తీర్మానం చేయాలని తెలిపారు. గౌరవ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక , శారీరక దృఢత్వం పెంపొందుతుంది

## కెజీబివి పాఠశాల అధికారిణి లావణ్య



వీణవంక-జూన్ 21(మనం న్యూస్): యోగా చేయడం వల్ల మానసిక, శారీరక దృఢత్వం పెంపొందుతుందని ప్రతి ఒక్కరు నిత్యం కొంత సమయం కేటాయించుకొని యోగా చేయాలని మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిణి ఎలిగేటి లావణ్య అన్నారు. బుధవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయినీలు విద్యార్థులచే యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు అందించిన అద్భుతమైన సంపద యోగా అని మనిషిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రధాన క్రియల్లో యోగా ఒకటిఅన్నారు. నిత్యం యోగా చేస్తే ఆందోళన తగ్గడమే కాక హృదయస్పందన ,నాడీ,జీర్ణ వ్యవస్థ చురుకుగా పని చేస్తాయని ,అంతేకాకుండా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో అనేక లాభాలు

## గ్రామీణ వైద్యులు డా॥ సత్యనారాయణ



వీణవంక- జూన్ 21 (మనం న్యూ స్): యోగా చేయడం వలన మానసిక,శారీరకంగా ఎన్నో లాభాలు చేకూరు తాయని మండలంలోని కిష్టంపేట గ్రామీణ వైద్యులు డా క్టర్ దాసరి సత్యనారాయణ అన్నారు. బుధవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసింది భారతీయులేనని, పూర్వకాలం నుండి యోగాను చేస్తున్నారని, గత దశాబ్ద కాలంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఎంతగానో యోగా ప్రాచుర్యంపొందిందని అన్నారు. యోగా చేయడంతో శారీరక ధారుడ్యం చేకూరి మానసిక ఉల్లాసం కలుగుతుందని, వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల సమస్యలను దరి చేరనివ్వవని అన్నారు .క్రమం తప్పకుండా యోగాచేయడం వల్ల మానసిక ఒత్తిడి ,ఆత్మన్యూనత భావం వంటి సమస్యలు ఉండవని, మనస్సును ,శరీరాన్ని నియంత్రిస్తుందని, ఎముకలుదృఢంగా తయారై రోగనిరోధకశక్తి పెరుగుతుందని, రక్తపోటును తగ్గిస్తుందన్నా రు. యోగా అనేది ఒక వ్యాయామం కాదని శరీరాన్ని మనస్సును ఏకంచేసే సాధనం అని అన్నారు.ఏకాగ్రతతో ప్రాణాయామం చేయడం ఎన్నో అద్భుతఫలితాలు సాధించవచ్చని, మతిమరుపును, మధుమేహం వంటివి ఎన్నో సమస్యలనుదరిచేరకుండా ఉంచుతుందన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యవంతమైన జీవనం గడుపాలని అన్నారు.



# ఉదారత చాటుకున్న సర్పంచ్ కుమారస్వామి

## సర్పంచ్‌కు గ్రామస్తుల ప్రశంసలు

వీణవంక-జూన్ 21(మనం న్యూస్): మండలకేంద్రంలో వివిధ కారణాలతో ఇటీవల మృతిచెందిన పులాల వీరస్వామి, రాయమల్లు, స్టాలిన్,రాజవీరు,లింగమ్మ, రెడ్డిరాజుల రాజయ్య, లోకిని రాజమ్మ,మొగిలి, చింతల రంజిత్-రజితల కుటుంబాలను గ్రామ సర్పంచ్ నీలకుమారస్వామి బుధవారం పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకొని తన ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి 3000 ల రూపాయల చొప్పున మొత్తం తొమ్మిది కుటుంబాలకు 27వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్‌గౌడ్,వార్డు సభ్యులు నీల లక్ష్మి మొండయ్య, రాయిశెట్టి సరిత సంపత్, నాయకులు ఓరెం క్రాంతి,మధు, శ్రీనివాస్, రాజు, కృష్ణచైతన్య, మోటంరాజు, రెడ్డిరాజుల రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం బీసీలకు సబ్సిడి రుణాలు ఇవ్వాలి



వీణవంక-జూన్ 21(మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం బీసీకులస్తులందరికి సబ్సిడి రుణాలు ఇవ్వాలని ముదిరాజ్ సంఘం నాయకులు పోలు రాజు అన్నారు. బుధవారం మండలంలోని ఎలుబాక గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మొత్తం 119 బీసీకులాల్లో కేవలం 14 కులాలకు మాత్రమే ఇంటికి లక్ష రూపాల చొప్పున ఇస్తామని ప్రకటించిందని, ఈ నిర్ణయం వల్ల అత్యధిక జనాభా గల మెజార్టీ కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్రప్రభుత్వమైనా బీసీ కులస్తులందరికి సబ్సిడి రుణాలు అందించాలని కోరారు.

# పరిశుభ్రమైన పరిసరాలే ప్రజల నాగరికతకు నిదర్శనాలు

## ఏజియం ఫైనాన్స్ శ్రీనివాసులు




రామగిరి,జూన్ 21 మనం న్యూస్ ః స్వచ్ఛత పక్షత్సవాలలో భాగంగా బుధవారం రోజున ఓసి-2 పిఓ ఆఫీసు,విటిసి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విటిసి అధికారులు,ట్రైనింగ్‌లో ఉన్న వారు సివిల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్జీ-3 పి శ్రీనివాసులు ఏజియం ఫైనాన్స్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సమాజము యొక్క అందులో నివసించే ప్రజల యొక్క నాగరికతకు వారి పరిసరాల శుభ్రతే నిదర్శనం,కాబట్టి సింగరేణిలో పనిచేసే మనమందరం మన ఇంటితో పాటు పనిస్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అందరికి ఆదర్శంగా నిలవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బివి సత్యనారాయణ యస్ఒయం,రామకృష్ణ డివైయస్ఇ సివిల్,అనంతుల శ్రీనివాస్,డిప్యూటీ మేనేజర్,మారుతి డివైపియం,వీరన్న విటిసి ఓవర్మెన్,రామాంజనేయులు సేవిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు డిమాండ్ చేస్తూ బెదిరించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

## ముత్తారం ఎస్సై భేతి రాములు

ముత్తారం,జూన్ 21 మనం న్యూస్ ః ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అమ్ము కుమార్ 34 సంవత్సరాలు కుక్కాడపు అశోక్ కుమార్ 34 సంవత్సరాలు అనే యువకులు మద్యం ముత్తలో ఓడేడు ఇసుక క్వారీ దగ్గరికి వెళ్లి డబ్బులు కావాలని డిమాండ్ చేయగా నిరాకరించిన సదురు కాంట్రాక్టర్ ను కట్టెలతో కొట్టి బెదిరించి నానా ఇబ్బందులకు గురిచేయగా కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు వారి ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భేతి రాములు రాములు తెలిపారు.

# టిడబ్ల్యూజేఎఫ్ సుల్తానాబాద్ మండల కమిటీ ఎన్నిక

## టిడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షులుగా పల్లా మహేష్, ప్రధాన కార్యదర్శిగా నూక రాందాసు ఎన్నిక

సుల్తానాబాద్,జూన్ 21 మనం న్యూస్ ః తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) సుల్తానాబాద్ మండలం కమిటీని స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పోగుల విజయ్‌కుమార్, సుంక మహేష్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పోగుల విజయ్‌కుమార్,సుంక మహేష్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిడబ్ల్యుజేఎఫ్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులుగా పల్లా మహేష్,ప్రధాన కార్యదర్శిగా నూక రాందాసు,కోశాధికారిగా





పిట్లల పరమేష్,పెద్దపల్లి నియోజకవర్గ ఉపాధ్యయులుగా సుంక శ్రీధర్, ఉపాధ్యక్షులుగా దాసోహం గోపికృష్ణ,జాయింట్ సెక్రటరీగా కాపరబోయిన బాలరాజు, బొల్లి సత్యం,చొప్పరి సుమన్,బుర్ర ఓంకార్‌గౌడ్,ఈసీ మెంబర్స్‌గా దొడ్ల దేవేందర్,ఆడేపు సదానందం,సంతోష్,బత్తుల చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు పల్లా మహేష్,నూక రాందాసులు మాట్లాడుతూ టిడబ్లూజేఎఫ్ బలోపేతం కోసం కృషి చేస్తామని,జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయిని వినోద్,రాపోలు రాజు,సముద్రాల రమేష్,దేవేందర్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నిత్యం యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి

### ఆర్జీ-3,ఏపిఏ జియంలు



రామగిరి,జూన్ 21 మనం న్యూస్ : గతంలో పిల్లలు ఆట పాటలతో చెమటలు పట్టే వరకు ఆడి ఇంటికి చేరేవారు. నేడు సెల్ ఫోన్ ఆటలే గాని మైదానంలో ఆడటం లేదు.యోగాతో నాలుగు గోడల మధ్య చేయగలిగే చక్కని వ్యాయామం,ప్రతి రోజు అన్ని వయసుల వారు యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యసింగరేణి తోనే మన కంపెనీకి మంచి భవిష్యత్తు అని జిఎం ఆర్జీ-3 ఎన్,సుధాకరరావు,జిఎం ఏపిఏ కె.వెంకటేశ్వర్లు,బుధవారం అంతర్జాతీయ యెగా దినోత్సవం సందర్భంగా సందేశం ఇచ్చారు. ఆర్జీ-3 ఏపిఏ ఏరియాలో జీఎం కార్యాయలయం,అన్ని గనులు,డిపార్టుమెంటులలో కూడ యోగ దినోత్సవం జరిగిందని,యోగ ప్రతిజ్ఞ చేసి,ఆసనాలను వేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికే ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం. నరేందర్,ఎస్ఓ టు జీఎం లు డి.బైద్య,జి,రఘుపతి,ఏరియా ఇంజినీర్లు పి.ఎలీషా,సీతారామం,ఫైనాన్స్ ఏజీఎం పి శ్రీనివాసులు, ఏరియా రక్షణ అధికారి సీహెచ్ వెంకట రమణ,ఏరియా సర్వే అధికారి జైనుల్ల బద్దిన్,సివిల్ డిజిఎం పద్మరాజు,పర్చేజ్ డిజి ఎంపిడి.సుధాకర్,సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య, ఇంఛార్జి పార్యవరణ అధికారి బివి సత్యనారాయణ,డివైపిఎం ఎం.రవీందర్‌రెడ్డిలతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### ఫీజు రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

### బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ రవి గౌడ్



సిరిసిల్ల టౌన్, జూన్ 21 (మనం న్యూస్): విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్‌మెంటులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జి ఇల్లందుల ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవిగౌడ్ మాటాడుతూ నిరుపేద విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ఉద్దేశంతోనే విద్యా సంవత్సరం మొదలవుతున్న ఇంకా కూడా ఫీజు రియంబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయలేదన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రభుత్వానికి ఎలాంటి శ్రద్ధ లేదని అన్నారు. దాదాపు 3 వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ లను ఫీజు రీయంబర్స్‌మెంట్లను విడుదల చేయకపోవడం వల్ల కాలేజీ యజమానులు టి సి ఇవ్వడం లేదని దానివల్ల ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు రియంబర్స్‌మెంట్లతో పాటు స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ నాయకత్వంలో తీవ్ర ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు నవీన్ కుమార్, యేల్లే చింటు, కోడి రోహిత్ సాయి,నాగుల వరుణ్, కర్రోల్ల అభిషేక్,ఎండీ అసన్,చింత వినయ్,కృతం అక్షయ్, కౌశిక్ తదితులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధిని పట్టించుకోని గత పాలకులు

### బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ఆలయాల అభివృద్ధి

### ఎండోమెంట్ ద్వారా మరో 9 ఆలయాలకు మహర్దశ

### జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్

మంథని,జూన్ 21 మనం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక ఆలయాలకు దూపదీప నైవేద్యాలు కరువయ్యాయని పెద్దపల్లి జిల్లా పరిషత చైర్మన్ పుట్ట మధూకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గంలోని రామగిరి, కమాన్‌పూర్,మంథని,ముత్తారం మండలాల్లోని పలుదేవాలయాలకు ఎండోమెంట్ ద్వారా నైవేద్య పథకానికి ఎంపిక కాగా ప్రోసిడింగ్ కాపీలను ఆయా ఆలయాల అర్చకులకు ఆయన అందజేశారు. కమాన్‌పూర్ మండలం ఆదివరహస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రొసిడెంగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని ఏ ఆలయ అభివృద్ధికి గత పాలకులు ఆలోచన చేయలేదని అన్నారు. మంత్రపురిగా పేరుగాంచిన మంథనిలోని అనేక ఆలయాలు,కాళేశ్వరం లాంటి ప్రసిద్ధి గాంచిన ఆలయాలు సైతం అభివృద్ధికి దూరంగానే ఉన్నాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అనేక ఆలయాలకు ఎండోమెంట్ ద్వారా నిధులు మంజూరీ చేయడంతో పాటు ఆలయాల్లో దూపదీప నైవైద్యానికి నిధులు అందిస్తున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గ్లం మరో తొమ్మిది ఆలయాలకు ఎండోమెంట్ ద్వారా దూపదీప నైవేద్యాలకు ఎంపిక చేయాలని ప్రతిపాదనలు చేసిన వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్,దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకిరణ్‌రెడ్డిలు స్పందించి తొమ్మిది ఆలయాలను ఎంపిక చేశారని అన్నారు. కమాన్‌పూర్ మండల



పేరపల్లిలోని శ్రీ ఆంజనేయస్వామి సహిత శివ పంచయాన నవగ్రహ సుబ్రమణ్య స్వామి,శాలపల్లిలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం,మంథని మండలం సూరయ్యపల్లిలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం,ఎగ్లాస్‌పూర్ గ్రామంలోని శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయం,మంథని పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర మహాగణపతి దేవాలయం,ముత్తారం మండలం మైదంబండ గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం,రామగిరి మండలం బుధవారంపేటలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం,సుందిళ్ల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం,బేగంపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాలకు దూపదీప నైవేద్య పథకం మంజూరయ్యాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎస్సైని కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు




సుల్తానాబాద్,జూన్ 21 మనం న్యూస్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సుల్తానాబాద్ మండల కమిటీ సభ్యులు బుధవారం రోజున మార్యదపూర్వకంగా సుల్తానాబాద్ నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన విజచేందర్‌ని టిడబ్ల్యూజేఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పొగుల విజయ్,ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని వినోద్,పెద్దపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సుంక శ్రీధర్,సుల్తానాబాద్ మండలం అధ్యక్షులు పళ్ళ మహేష్,ప్రధాన కార్యదర్శి నూక రామదాసులు ఘనంగా శాలువాతో సన్మానించి ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి పిట్టల పరమేష్,మండల ఉ పాధ్యక్షులు గోపికృష్ణ,జాయింట్ సెక్రెటరీ సుమన్,బాలరాజు,ఓంకార్ గౌడ్ ,సత్యం, మండల ఈసీ మెంబర్స్ దేవేందర్, సంతోష్, సదానందం, చంద్రశేఖర్, సముద్రాల రమేష్,సంతోష్‌లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## అంతర్జాతాయ యోగా దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

ముత్తారం,జూన్ 21 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం హోమియో వైద్యాధికారిణి డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి రోజు కొంత సమయం యోగాకు కేటాయించి మానసికంగా ,శారీరంగా ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్య, ఉపసర్పంచ్ మద్దెల దివాకర్,ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ,వార్డు సభ్యులు అకోజ్ అశోక్,కొట్టే ఉపేందర్,గ్రాపంచాయతీ కార్యదర్శి రాకేష్,బిరుదు గట్టయ్య, పూసాల గురు చరణాచారి నిమ్మతి రాజేందర్,మారుపాక రోహిణి,శృతి,మారూపాక ప్రకాష్,మండల స్వామి,నిమ్మతి ఓదెలు,ఎడ్లట మొగిలి, అటెండర్ కృష్ణ మూర్తి,ఏఎన్ఎం సునీత,అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గంగారం గరుడ ఆంజనేయస్వామి టెంపుల్‌లో

# తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల భాగంలో ఆధ్యాత్మిక దినోత్సవం

కాల్వశ్రీరాంపూర్,జూన్ 21 మనం న్యూస్ : మండలంలోని గంగారం గ్రామంలోని శ్రీ గరుడ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు హోమాలు మహిళల సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ పూజలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ కోనుకటి మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఆలయాలకు నిధులు కేటాయిస్తూ ఆలయాల అభివృద్ధి కృషి చేస్తున్నారన్నారు. ఆలయాల్లో పనిచేసే అర్చకులకు గౌరవ వేతనం ఇస్తున్నారన్నారు. ధూప దీప నైవేద్యాలు నోటుకుని ఆలయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అర్చకులను నియమిస్తున్నారు అన్నారు. గరుడ ఆంజనేయస్వామి ఆశీస్సులతో రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గెలవాలని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,ఉపసర్పంచ్ మేడి తిరుపతి,ఎంపీటీసీ కదురు మానస సతీష్,ఆలయ చైర్మన్ ఈర్ల ఓదెలు,కాల్వ వేమారెడ్డి మేడి రాజయ్యగౌడ్, మేడి అశోక్‌గౌడ్,పురోహితులు వాసాలమరి సత్యనారాయణశర్మ,అంబ్రిష్‌శర్మ,వార్డు సభ్యులు గ్రామస్థులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తాం

### బిఎస్ఎన్ఎల్ డిఈ శ్రీధర్



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 21 (మనం న్యూస్): ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు బిఎస్ఎన్ఎల్ డిఈ శ్రీధర్ తెలిపారు. బుధవారం స్థానిక టెలిఫోన్ ఎక్స్చేంజ్ లో వినియోగదారుల అవగాహన వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే బిఎస్ఎన్ఎల్ అభివృద్ధి చెందుతుందని, నాణ్యమైన సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ సేవలు వినియోగించుకోవాలన్నారు. ఇతర టెలికం సంస్థలతో పోలిస్తే బిఎస్ఎన్ఎల్ లో టారిఫ్ రేట్లు తక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. సెల్ ఫోన్ వినియోగదారులను ఆకర్షించడానికి భవిష్యత్తులో మరిన్ని పథకాలు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డిఈ రవికుమార్, సురేందర్, సదానందం, జేటివోలు తిరుపతి, రాజేశ్వర్, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# మోర్చాల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు

హుజురాబాద్ రూరల్, జూన్ 21 (మనం న్యూస్): ఈనెల 23వ తేదీన జమ్మికుంటలో జరుగనున్న నియోజకవర్గ స్థాయి మోర్చాలా సమావేశాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల బిజెపి మోర్చా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశం హుజురాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో అనేక రకాల ప్రజా సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. పేద ప్రజల కొరకు ఉచిత రేషన్ బియ్యం, ఆయుష్మాన్ భారత్,ఉచిత వ్యాక్సినేషన్, లాంటి పథకాలతో పాటు రైతుల కొరకు సబ్సిడీ ఎరువులు, ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి కృషి పింఛన్ యోజన, సాయిల్ హెల్త్ కార్డులు. మహిళలకు ఉజ్వల యోజన పథకం,శ్రీనిధి పథకం,వడ్డీ లేని రుణాలు,మాతృ వందన యోజన లాంటి అనేక రకాల ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మోడీ ప్రభుత్వానిదని కొనియాడారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు కష్టపడి పని చేస్తే తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల బిజెపి అధ్యక్షులు రాముల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పొరిపల్లి కొండాల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు ముప్పు మహేష్, యువ మోర్చా మండల అధ్యక్షుడు నరేడ్ల చైతన్య రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సాయిబాబా, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చిదురాల రాణి రెడ్డి, మైనారిటీ మోర్చా మండల అధ్యక్షుడు మహమ్మద్ నూరుల్లా, కిసాన్ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి చిధురాల సుధాకర్,మైనార్టీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మహ్మద్ సర్వర్, పెరుమాళ్ల దేవ గౌడ, వడిగె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగు పై రైతుల విజ్ఞాన యాత్ర



తిమ్మాపూర్, జూన్21( మనం న్యూస్): రాష్ట్ర ఉద్యాన శాఖ, లోహియా ఎడియిల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 50 మంది రైతులను మంగళవారం విజ్ఞాన యాత్ర నిమిత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట తరలించారు. ఈ సందర్భంగా రైతులను ఎంపిక చేయడంలో భాగంగా అగ్రికల్చర్ ఆఫీసర్ స్వాతి, ఏఈఓ, ఫీల్ ఆఫీసర్ రాజ్ కుమార్ లు ప్రధాన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఏరియా మేనేజర్ అప్పారా వు రైతులతో మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు గురించి క్లుప్తంగా వివరించారు. తోట లో మొక్కలు నాటిన 3 సం.ల తర్వాత కాత ప్రారంభమై దాదాపు 30 సంవత్సరాల వరకు పంట దిగుబడి వస్తుందని, తోటల్లో అన్ని రకాల అంతర పంటలుగా కూడా వేసు కోవచ్చని తెలిపారు. ఒక ఎకరానికి ఒక సంవత్సరా నికి దాదాపు 10 టన్నుల పంట దిగుబడి, తద్వారా 80వేల నుంచి లక్ష రూపాయల నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు. తర్వాత ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య శాఖ అధికారులు, రైతులు, పాల్గొ న్నారు.

## ఘనంగా జయశంకర్ వర్ధంతి



చిగురుమామిడి, జూన్ 21 (మనం న్యూస్): తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతి కార్యక్రమాన్ని చిగురు మామిడి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి విశ్వకర్మ సెల్ మండల కన్వీనర్ గొల్లపల్లి సదాచారి, అఖిలభారత విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు అనోజు బాలకృష్ణ ఆచారి, గ్రామ కార్యదర్శి అనుమోజు జనార్దన చారి, నాయకులు గొల్లపల్లి తిరుపతి, గొల్లపల్లి సత్యనారాయణ చారి, చొప్పదండి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎస్‌బి వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



హుజురాబాద్ రూరల్, జూన్ 21 (మనం న్యూస్): అఖిల భారత విద్యార్థి బ్లాక్ 73 వ వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం హుజురాబాద్ లోని ఎస్సీ హాస్టల్ లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎఐఎస్‌బి 1951 జూన్ 25 న బెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి నేతాజీ ఆలోచన విధానంతో సోషలిజం ,శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో గత 72 సంవత్సరాలుగా భారత దేశంలో విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తోందన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు కన్న భారతదేశ నిర్మాణం కోసం ఉద్యమిస్తూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్‌బి శ్రేణులు ఈ నెల 25 న 73 వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యాలయాలను సమస్యలకు నిలయంగా మార్చుతున్నారన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌బి హుజురాబాద్ డివిజన్ నాయకులు బుర్ర అజయ్ కుమార్, నాయకులు అజయ్, శ్రీకాంత్, మనీష్, శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరి కళాశాలలో అలరించిన వీడ్కోలు వేడుకలు



తిమ్మాపూర్, జూన్ 21 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల లో బుధవారం ఇంజనీరింగ్ సి. ఎస్.సి. విభాగంలోని మూడవ సంవత్సరం విద్యార్థులు అడిఓ స్ పేరుతో నాల్గవ సంవతరం చదువుతున్న విద్యార్థు లకు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ డాక్టర్ గంఢ్ర శ్రీనివాస రెడ్డి జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లడుతూ ప్రస్తుతం ఉన్న విద్యా విధానంలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కుంటేనే విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడగలరని, ఆ దిశగా విద్యార్థులు పట్టుదలతో కృషి చేయాలని, నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఐ.టి విభాగంలో వచ్చే మార్పు లకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెం పొందించుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి, డాక్టర్ డి. శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు సిహెచ్ ప్రకాష్ రెడ్డి, వినోద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, సి.ఎస్.సి విభాగా ధిపతి డాక్టర్ చంద్రమౌళి తో పాటు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం సిఐటియు, అనుబంధ సంఘాల ధర్నా

ఇల్లందకుంట, జూన్ 21 (మనం న్యూస్): ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, భవన నిర్మాణ సంఘం, కెవిపిఎస్, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాము, కొత్తూరి మల్లయ్య, చిలక రవి, రాజేశ్వరి, సరోజన, రాధమ్మ, గుండ్ల మొగిలి, భోగిని సారయ్య, మారపల్లి ప్రహ్లాద్, లక్ష్మయ్య, ఓదెలు, రమేష్ చాంద్ పాషా, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నీటి సరఫరా గురించి ప్రశ్నిస్తే..

# అరెస్టులు చేస్తారా..?

### కల్లబొల్లి మాటలతో ఎన్నేళ్లు పబ్బం గడుపుతారు..?

### నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, జూన్ 21 (మనం న్యూస్)፡ నగరంలో 24 గంటల నీటి సరఫరా అంటూ గత పదేళ్లుగా ప్రకటిస్తున్న అధికార పార్టీ నాయకులు, ఆ దిశగా చర్యలెందుకు చేపట్టడం లేదని ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయిస్తారా..? అంటూ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డ నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కెటిఆర్ పర్యటనకు వచ్చిన సందర్భంగా నీటి సరఫరా విషయమై సమాధానం చెప్పాలని తాము డిమాండ్ చేస్తే, బుధవారం తెల్లవారు జామునే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేశారన్నారు. మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా నగర కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీసు ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ 24 గంటల పాటు నీరందిస్తామని ప్రకటనలే తప్ప, కనీసం రోజు అరగంట కూడా నీటి సరఫరా జరగడం లేదన్నారు. ప్రతి సమావేశం సందర్భంగా అప్పుడు ఇప్పుడు అంటూ ప్రకటి స్తున్న బిఆర్ఎస్ ప్రతినిధులు గత తొమ్మిదేళ్లుగా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. ప్రశ్నించిన వారిని అరెస్టులు చేయడం, అణగదొక్కడమే బిఆర్ఎస్ పాలనగా కొనసాగుతోందని విమర్శించారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి ,శ్రవణ్ నాయక్, ధన సింగ్ ,షబానా మహమ్మద్, అన్న జ్యోతి రెడ్డి, ఊరెడి లతా, ముల్కల కవిత, నేన్నెల పద్మ, ఎగిడి శారద,



మహాలక్ష్మి, నెల్లి నరేష్ ,ముక్క భాస్కర్ , ఎజ్రా దేవ్ ,షేక్ షేహన్నా, మామిడి సత్యనారాయణ రెడ్డి, జీడి రమేష్, అష్రాఫ్, మెతుకు కాంతయ్, కాంపల్లి కీర్తి కుమార్ ,జిలకర రమేష్, భారీ ,ఇమామ్ ,కమల్ కత్రి, అజ్మత్, అనీఫ్, సోహెల్ ,ముల్కల యోనా ,బషీర్, సిరాజుద్దీన్ తదితరులున్నారు.



## ప్రశాంతంగా ముగిసిన

# నైతిక విలువల పరీక్ష

కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 21 (మనం న్యూస్)፡ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా సప్లమెంటరీ నైతికత, మానవ విలువల పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. వార్షిక పరీక్షల్లో ఫెయిలైన, గైర్హాజరైన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బుధవారం సప్లమెంటరీ పరీక్షల్లో భాగంగా నైతికత, మానవ విలువల పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు, మార్కుల నమోదును జిల్లా కేంద్రం నుండి పరిశీలిస్తూ ఎప్పటికపుడు నివేదికలు పంపించినట్లు పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ 264, ఒకేషనల్ 118 మొత్తం 382 మంది విద్యార్థులకు గాను 67 మంది హాజరయ్యారని, 67 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

# దైనందిన జీవితంలో యోగా భాగం కావాలి

### భారత స్వాభిమాన్ ట్రస్ట్ కన్వీనర్ గోపు శ్రీనివాసరెడ్డి



శంకరపట్నం, జూన్ 21 (మనం న్యూస్)፡ ప్రతీ వ్యక్తి దైనందిన జీవితంలో యోగా భాగం కావాలని భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ మండల కన్వీనర్ గోపు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం కేశవపట్నం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ మైదానంలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించి, ప్రాణాయామం, యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. నిత్యం చేసే యోగ సాధన ద్వారా శారీరక, మానసిక సమత్వాన్ని పొందవచ్చని అన్నారు. నిత్య యోగ సాధనతో ఆధ్యాత్మిక భావనలు, భూత దయ పెంపొందుతాయని పేర్కొన్నారు. ఒత్తిడి ఒడిదొడుకులతో కూడిన నేటి ఆధునిక సమాజంలో మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు యోగా ఒక చక్కని మార్గమని వివరించారు. విద్యార్థులలో ఏకాగ్రత పెంచుతుందని సూచించారు. మహిళలు, చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎవరైనా యోగాతో పరిపూర్ణ జీవితాన్ని ఆస్వాదించవచ్చని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేశవపట్నం ఎంపీటీసీ ఎనుగుల అనిల్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు వంగోజు సంపత్, లక్ష్మణ్ గౌడ్, మొలంగూరి సదానందం, గౌడిశాల సదానందం, గుర్రం శ్రీకాంత్, సముద్రాల సంపత్, బొజ్జ చంద్రమౌళి, బొంగోని అభిలాష్, ఆర్ సుధీర్, సయ్యద్ ఇలియాజ్, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

### టిడిపి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి



కరీంనగర్, జూన్ 21 (మనం న్యూస్)፡ కెటిఆర్ పర్యటన సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోగల తెలుగుదేశం పార్టీ నాయకులను బుధవారం తెల్లవారు జామున పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నగరంలో నిర్మించిన తీగల వంతెన ప్రారంభోత్సవానికి మంత్రి వస్తున్న సందర్భంగా పోలీసులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్యతోపాటు పలువురు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడటం సరైంది కాదన్నారు. ముందస్తు అరెస్టు చేయడం పోలీసులకు పరిపాటిగా మారిపోయిందని ఆయన విమర్శించారు. కేటీఆర్ పర్యటించే మార్గాల్లో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలే తప్ప ప్రతిపక్ష పార్టీల నేతల ఇళ్లకు అర్ధరాత్రి వేళల్లో వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం ఎంత వరకు సమంజసమని శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. ఏ ప్రభుత్వంలో జరగని అభివృద్ధిని బీఆర్ఎస్ పాలనలో చేసి చూపిస్తున్నామని విర్రవీగే పాలకులకు ప్రతిపక్షాలంటే భయమెందుకని ప్రశ్నించారు. ఇక నుంచైనా ముందస్తు అరెస్టులకు పోలీసులు స్వస్తిపలకాలన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి రొడ్డ శ్రీధర్, మాజీ కోశాధికారి ఓరగల్లు తిరుపతి పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం



చిగురుమామిడి, జూన్ 21 (మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం అత్యంత ప్రసిద్ధిగాంచిన మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ గందే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో మామిడిపల్లి నర్సయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయాలు పునర్వైభవం సంతరించుకున్నాయని, ధూప, దీప, నైవేద్యాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. అర్చకులను ఆదుకునేందుకు ప్రత్యేక నిధి కేటాయించిందని పేర్కొన్నారు. ఆలయ ఆవరణలో యాగశాల, రథశాల కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, ఉప సర్పంచ్ జంగ శ్రీనివాసరెడ్డి, ఆలయ పూజారి శేషం సత్యనారాయణ చార్యులు, శేషం నరసింహ చార్యులు, ఆలయ ధర్మకర్తలు తాళ్లపల్లి కిరణ్, బొలబత్తిని మహేష్, బొల్లం వెంకటలక్ష్మి, మంతెన మహేందర్, శ్రీమూర్తి శ్రీనివాస్, మాజీ ధర్మకర్త ఎనగందుల అశోక్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ వర్ధంతి

కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 21 (మనం న్యూస్)፡ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక నారాయణ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ టీచర్స్, లెక్కరర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మారం రత్నాకర్ ముఖ్య అతిథిగా హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశించిన మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో సాగునీటి వనరులను అభివృద్ధి పరచడంలో కెసిఆర్ విజయం సాధించారన్నారు. ఈ




కార్యక్రమంలో ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నేయుల సుదర్శన్ రెడ్డి, నాయకులు ఎజిఎం.తిరుపతి, జాబుల్ వర్మ, పాఠశాల ప్రిన్సిపాల్ రమేశ్‌రెడ్డి, టీచర్లు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.
















రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు బుధవారం కరీంనగర్ పర్యటన సందర్భంగా. కేబుల్ బ్రిడ్జి ప్రారంభం,కాశ్మీర్ గడ్డ ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన,డిజిటల్ లైబ్రరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన. సిటిజన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవం. నూతన కౌన్సిల్ హాల్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభోత్సవం. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వైఫై హాట్ స్పాట్స్, ట్రాఫిక్ కంట్రోల్ సిస్టం, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం, పలు అభివృద్ధి కార్యక్రమాల దృష్యాలు

# వేదింపులకు పాల్పడడం హేయమైన చర్య

## మండిపడ్డ కాంగ్రెస్ మహిళ నాయకురాళ్లు

మంచిర్యాల ,జూన్ 21 (మనం న్యూస్ ): మంచిర్యాల పట్టణానికి చెందిన ఓ మహిళపై బి అర్ ఎస్ నాయకులు బింగి ప్రవీన్ వేదింపులకు పాల్పడడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాళ్ళు మండిపడ్డారు. బుధవారం స్థానిక ప్రేమ్ సాగర్ రావు నివాసంలో మీడియాతో మాట్లాడుతూ మంచిర్యాల కు చెందిన మహిళ తన భర్త తనను కాపురానికి తీసుకెళ్ళకుండా తనపై దాడులకు పాల్పడుతున్నందున కాపురాన్ని చక్కదిద్దుకునేందుకు ఇంటి సమీపంలో ఉండే పరిచయస్తుడైన బిఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు బింగి ప్రవీణ్ సహాయం కోరితే అదే అవకాశంగా తీసుకొని సదరు మహిళ కు అర్ధరాత్రి,తెల్లవారుజామున ఫోన్లు చేయడం ,మెసేజ్ పంపడం చేస్తూ వేధించడం సరికాదన్నారు. బింగి ప్రవీణ్ వేధింపులు భరించలేక పోలీస్ స్టేషన్ కు వెళ్లి భర్త, అత్తమామలపై ఒక ఫిర్యాదు, బింగి ప్రవీణ్ పై మరో ఫిర్యాదు చేసిందన్నారు.పోలీసులకు బింగి ప్రవీణ్ చేసిన వాట్సాప్ మెసేజ్ లు, ఫోన్ కాల్స్ చూపించినా కూడా పోలీసులు కేవలం తన భర్త, అత్తమామలపై ఇచ్చిన ఫిర్యాదు పై మాత్రమే దర్యాప్తు చేస్తూ బి ఆర్ ఎస్ నేత పై ఇచ్చిన ఫిర్యాదును ఎందుకు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఎమ్మెల్యే దివాకర్ రావు,ఆయన తనయుడు విజిత్ రావు గుండాలను ,రౌడీలను తన అనుచరులుగా పెట్టుకొని వారికి పదవులు కట్టబెట్టి పెంచి పోషిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో జిల్లాలో బిఆర్ఎస్ నాయకుల వేధింపుల వల్ల మహిళలకు



భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఊరుకోబోమన్నారు. బిఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే ఆయన తనయుడిని ఊరు మీద వదిలేశారని అన్నారు. బింగి ప్రవీణ్ పై వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్ష పదవి నుండి అతనిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# ఈవిఎంల భద్రతకు పూర్తి స్థాయి చర్యలు

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్



మంచిర్యాల, జూన్ 21 (మనం న్యూస్): జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, సంబంధిత పరికరాల భద్రతకు పూర్తి స్థాయి చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం ఈ.సి.ఐ.ఎల్. నుండి జిల్లాకు వచ్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని నస్ పూర్ లో గల ఈ.వి.ఎం. గోదాములో భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ.సి.ఐ.ఎల్. సంస్థ నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, సంబంధిత పరికరాలు 253 బ్యాలెట్ యూనిట్లు, 185 కంట్రోల్ యూనిట్లు, 84 వి.వి. పాట్లు వచ్చాయని, వీటిని గోదాములో భద్రపర్చడం జరిగిందని తెలిపారు. గోదాము వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక రక్షణ విభాగం ద్వారా గట్టి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల డి.టి. శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ఆలోచనతో ప్రశాంత జీవనం

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల జూన్ 21 మనం న్యూస్: ఆధ్యాత్మిక ఆలోచనలతో నిర్మల మైన, ప్రశాంతమైన జీవనాన్ని గడపవచ్చని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బుధ వారం రోజున ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని దండేపల్లి మండలం గూడెంలో గల శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామిని సతీసమేతంగా దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, మంచిర్యాల నియోజకవర్గ శాసనస భ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్యా త్మికకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలోని ఆలయాలకు పునః వైభవం తీసుక ొచ్చిందని, ఆలయాల నిర్వహణకు, అర్చకుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత బోనాలు పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, ఆలయ సేవల కోసం ఆన్లైన్ బుకింగ్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు సర్వమతాలతో ప్రత్యేక పూజలు, ప్రార్ధనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి, విద్య, సామాజిక, ఆర్ధిక ప్రగతికి అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, అన్ని మతాల సంప్రదాయాలు, విశ్వాసాలను గౌరవించడం జరుగుతుందని తెలిపారు. క్రిస్టమస్, రంజాన్ పండుగ లను అధికారికంగా నిర్వహించడంతో పాటు దుస్తులు, కానుకలను అందించడం జరుగుతుందని తెలిపారు. క్రైస్తవ, ముస్లిం మైనార్టీ కార్పొ రేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ పథకాల ద్వారా రాయితీ అవకాశం కల్పిస్తూ ఉపాధి కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుం దని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో 2 మసీదులు, 2 రెండు చర్చిలలో సామూహిక ప్రార్ధనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దండేపల్లి తహశీల్దార్ హన్మంతరావు,దేవాదాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీ-కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా : డాక్టర్. కొనగాల మహేష్



కరీంనగర్, జూన్ 21 (మనం న్యూస్ )తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, అధికార ప్రతినిధిగా కరీంనగర్ జిల్లాకు చెందిన డాక్టర్. కొనగాల మహేష్ ను నియమించింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆమేరకు ఉత్తర్వులు జారీచేశారు. కాగా, డాక్టర్. కొనగాల మహేష్ ఏఐసీసీ సభ్యులుగా, టీపీసీసీ అధికార ప్రతినిధిగా, టీపీసీసీ మీడియా కమిటీ కన్వీనరుగా, టీపీసీసీ మాస్టర్ ట్రైనర్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులుగా వివిధ హోదాలలో పార్టీకి సేవలు అందించారు.తనపై నమ్మకంతో పార్టీ నాయకత్వం అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని, తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు డాక్టర్. మహేష్ తెలిపారు కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

# విద్యార్థులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది

## ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు

## ప్రైవేట్ రంగంలో కూడా యువత రాణించాలి

## రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్

## ఈ- డిజిటల్ గ్రంథాలయానికి

## శంకుస్థాపన చేసిన మంత్రి



కరీంనగర్ బ్యూరో, జూన్ 21 (మనం న్యూస్): రాష్టంలోని విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆ దిశగానే విద్యారంగ అభివృద్ధికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు స్పష్టం చేశారు. నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగ ఉద్యోగాలు సంపాదించుకోవడంలో రాణించాలని సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని జిల్లా గ్రంథాలయంలో ఏడు కోట్ల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించ తలపెట్టిన ఈ -డిజిటల్ లైబ్రరీకి మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ లతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా అవకాశం ఇచ్చినట్లు, దానికి న్యాయం చేస్తూ అందరికీ సేవ చేస్తున్నందుకు పొన్నం అనిల్ కుమార్ గౌడ్‌ను అభినందించారు. ఇక్కడ చదువుకునే విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగాల లో కుడా రాణించాలన్నారు. గంగుల కమలాకర్, వినోద్ కుమార్‌ల సహకారంతో ఐటీ టవర్ మీ కోసమే సిద్దంగా ఉందన్నారు. భావి తరాలకు ఆదర్శంగా నిలిచేలా కష్టపడి చదవాలని అదే విధంగా ప్రైవేట్ వ్యాపార రంగాల పై కూడా దృష్టి సారించాలని కెటిఆర్ విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర బి సి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తంలో ఏసీ హాల్ లలో విద్యార్థులను చదివిస్తున్న ఏకైక గ్రంధాలయం కరీంనగర్‌లో ఉండడం గర్వకారణమన్నారు. ఇక్కడ ప్రతి రోజు విద్యార్థులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామని, త్వరలోనే ఉచిత వైఫై సౌకర్యాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో కెసిఆర్, కేటీఆర్‌ల సహకారంతో రాష్ట్రంలోనే ఉత్తమ గ్రంధాలయ భవనాన్ని నిర్మించుకుని అన్ని హంగులతో అన్ని సౌకర్యాలను కల్పించబోతున్నామని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ కర్ణన్, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మేయర్ సునీల్ రావు , మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, సుడా చైర్మన్ రామకృష్ణా రావు, సిపి సుబ్బారాయుడు, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, రాష్ట్ర కార్పొరేషన్‌ల చైర్మన్ లు రవీందర్ సింగ్ , గెల్లు శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి, కార్పొరేటర్ లు జితేందర్, రాజేందర్ రావు , వాల రమణా రావు , కోప్షన్ సభ్యులు అంజద్‌అలి, పుట్ట నరేందర్, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి సరిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




మల్లాపూర్, జూన్ 21 ( మనం న్యూస్): మండల లయన్స్ క్లబ్ కరీంనగర్ 320జి 2023- 24 వ సంవత్సరానికి నియమించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం స్థానిక మల్లాపూర్ మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయ ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కనుక సంజీవ్, కార్యదర్శిగా తోట రాజారెడ్డి, కోశాధికారిగా ఎర్రి జైపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీని సభ్యులను పలువురు ప్రముఖులు అధికారులు నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వైస్ డిస్టిక్ గవర్నర్ సింహరాజు కోదండరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాములు మాట్లాడుతూ 210 దేశాలలో 14 లక్షల మంది లయన్స్ సభ్యులతో అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సేవా సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. పేద గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య రక్షణ విద్యా కార్యక్రమాలు స్వయం ఉపాధి కార్య క్రమాలు ప్రధాన ధ్యేయంగా లయన్స్ క్లబ్ సంస్థ పని చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కనుక సంజీవ్ మాట్లాడుతూ మల్లాపూర్ మండల క్లబ్ సేవలు జిల్లాలోని మొదటి స్థానంలో ఉంచుతామని, వీలైనన్ని సేవా కార్యక్రమాలు చేసి లయన్స్ క్లబ్ సేవలు గ్రామ గ్రామాన అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో రాజా శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్, మల్లాపూర్ ఎం పి ఓ జగదీష్, ఈవో భూమేష్, ఎస్త్సై నవీన్ కుమార్, ఏవో లావణ్య, లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డాక్టర్ దిలీప్ రావు, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ శివ శ్రీనివాస్, రీజినల్ సెక్రటరీ రుద్రా రామ్ ప్రసాద్, ఫౌండర్ దేవ మల్లయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, మోర బద్రిశం, డాక్టర్ స్వామి, ఎండి రఫీ, బోయిని సిద్దయ్య, తోట శ్రీనివాస్, కదుర్గపూ నరసయ్య, సిరిపురం రవీందర్, ముత్యాల రమేష్, కాటి పెల్లి ఆదిరెడ్డి, గౌరీ నాగేష్, రామ్ రెడ్డి, మిల్కా రాజిరెడ్డి, గడ్డం శ్రీనివాస్, క్యాతమ్ సురేష్, సోమ అశ్విన్ గుప్తా, బండి లింగస్వామి గౌడ్, ఐకెపి మండల అధ్యక్షురాలు సరిత, పెద్దిరెడ్డి లక్ష్మణ్, పుప్పల మహేష్, సంఘ రాజన్న, మాట్ల శ్రీనివాస్, మేకల సతీష్, తోట రాజారాం, బొక్కల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దారుకు ఆత్మీయ వీడ్కోలు



చిగురుమామిడి, జూన్ 21 (మనం న్యూస్): చిగురుమామిడి మండలంలో తహసిల్దార్ గా పనిచేసి బదిలీపై వెళ్తున్న సయ్యద్ ముబీన్ అహ్మద్‌కు బుధవారం మండల కేంద్రంలో వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిద శాఖల ఉద్యోగులు అయనను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ తన పదవీకాలంలో పేదలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని, మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేవారని, ఆయన పనితీరుతో మండలంలో తనదైన ముద్ర వేశారన్నారు. ముబీన్ అహ్మద్ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు ,ప్రజాప్రతినిధిలకు,కింది స్థాయి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి,వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, తహసీల్దారు జినుక జయంత్, ఎంపీడీవో మామిడిపల్లి నర్సయ్య, నయాబ్ తహసీల్దారు రవికుమార్,రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు పెనుకుల తిరుపతి, ఎంపీటీసీలు పోరం మండలాధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మామిడి అంజయ్య,మైనారిటీ సెల్ నాయకుడు సర్వర్ పాషా, వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటీసీలు,రేషన్ డిలర్స్,వ్యవసాయ శాఖ అధికారులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.